క్లుప్తంగా

నైతిక విలువలతో కూడిన విద్య అందించాలి



భీమడోలు ఎంఈవోలకు ఫ్యాన్లు అందిస్తున్న టీచర్ మండే సుధాకర్

భీమడోలు: ఉపాధ్యాయులు పాఠశాలల్లో నైతిక విలువలతో కూడిన విద్యాబోధనను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని భీమడోలు 1, 2 ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్ అన్నారు. భీమడోలు మండల విద్యా వనరుల కేంద్రానికి మంగళవారం పాతూరు టీచర్ మండే సుధాకర్ తన తల్లి దేవదానమ్మ జ్ఞాపకార్థం రెండు ఫ్యాన్లు ఎంఈవోల చేతుల మీదుగా అందించారు. పీఆర్‌టీయూ జిల్లా నాయకులు కేఎంజీ పుల్లారావు, ఎం.శరీన్, సీఆర్‌ఎంటీలు సీహెచ్ రమణ, డేవిడ్‌రాజు, కార్యాలయ సిబ్బంది జి.సుమలత పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



పట్టాలు అందజేస్తున్న జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, కామిరెడ్డి నాని

దెందులూరు: అర్హులందరికీ సొంతిల్లు సాకారం చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. మంగళవారం గాలాయగూడెం రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ ప్రియదర్శిని ఆధ్వర్యంలో 152 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ప్రజాప్రతినిధులు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ముసునూరి శివ, వార్డు మెంబర్లు రాజీవ్, శ్రీధర్, గ్రామ కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి, వీఆర్వో విష్ణు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం

నిడమర్రు: మండలంలోని మందలపర్రు, బువ్వనపల్లి, చానమిల్లి, ఎనికేపల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలంటూ ఆ పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ పరిశీలకులు కిలారి రవి, ఇందుకూరి సూర్యనారాయణరాజు, ఎంపీటీసీ ముదునూరి త్రివేణి రామకృష్ణంరాజు, ఉపసర్పంచ్ సరిపల్లి త్యాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బత్రాజు ప్రసాదు, గంధం సుభాష్, ముత్యాల సాయి, గూడా సామ్యేలు తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పెదపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని పెదపాడు తహసీల్దార్ భావనారాయణ తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులోని 128,130,131,132 పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లు వేగవంతం చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అజయ్ పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు

భీమడోలు: మూగజీవాల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాకుల కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పశువులకు అందుతున్న సేవలను ఏడీ రమేష్ నుంచి అడిగి తెలుసుకున్నారు. గతంలో కన్నా పశువులకు మెరుగైన సేవలను అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పశువులకు ఆరోగ్య భద్రతకు బీమా సదుపాయం, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి పల్లెలో గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ల సహాయంతో పశువులకు వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వెటర్నరీ సిబ్బందిని అందుబాటులో ఉంచిందన్నారు. అనంతరం వాసుబాబును ఏడీ రమేష్, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పెదపాడు: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. మండలంలోని పునుకొల్లు నుంచి జాతీయ రహదారికి వెళ్లే రహదారిని మంగళవారం పరిశీలించారు. ఇటీవల రహదారిని ఆధునీకీకరించాలని గ్రామస్తులు కోరడంతో అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రావెల్ రోడ్డును మరింత పరిష్ట పరచాలని స్థానిక నాయకులు అక్కినేని రాజశేఖర్‌కు సూచించారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, అక్కినేని రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ ధ్యేయం



పెదపాడు: తోటగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ



దెందులూరు: శ్రీరామవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు



బాపిరాజుగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, నాయకులు

- జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ
- అట్టహాసంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు

పెదపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తోందని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని తోటగూడెంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పెదపాడు మండలంలోని తోటగూడెంలో నాయకులు, ప్రజాప్రతినిధులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ఆశయాల సాధనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, మాజీ సర్పంచ్ గరికపాటి పాండు రంగారావు, నాయకులు బత్తుల ఏసురాజు, సప్పా మురళీ, కొండపల్లి వెంకటేశ్వరరావు, సిరిగిరి మావుళ్లు, పల్లపోతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీరామవరంలో వైభవంగా వేడుకలు

దెందులూరు: పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం సేవలందిస్తున్న పార్టీగా వైఎస్సార్ సీపీ చరిత్రలో నిలిచిపోతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రీరామవరం బస్టాండ్ సెంటరు వద్ద డాక్టర్ వైఎస్సార్ విగ్రహం ఎదుట వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీరామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, కామిరెడ్డి నాని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు సర్పంచ్‌లు బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, పర్వతనేని శ్రావణి సుధీర్, కోటే నాగమల్లేశ్వరి కుమార్; సరిగే నాగరాజు, చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్, కాలి ఇస్రాయేలు, పార్టీ నాయకులు పోతునూరు బాబ్జి, పుల్లా వరప్రసాద్, పేరం ప్రసాద్, జొన్నకూటి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండెల్లో వైఎస్సార్ సీపీ

పెదవేగి : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసం వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసిన నాయకులు ఒకరికొకరు తినిపించుకుని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, దళితవాడలో రూ.8 లక్షలతో వేసిన సీసీ రోడ్డును, రూ.12 లక్షల నిధులతో వేసిన రెండు బోర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో చాలా రాజకీయ పార్టీలు ఎన్నో పుట్టాయని, ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావం ఒక ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చని అన్నారు. ప్రజా సంక్షేమ పాలనకై తపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వీరమాచినేని నాగబాబు, బొప్పన కృష్ణారావు, బొప్పన రమేష్, వెంపాటి మురళి, బొప్పన ఫణికుమార్, సీహెచ్ నాగరాజు, బొట్ల అప్పలకొండ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆదర్శవంతమైన సంక్షేమ పాలన



భీమడోలు: వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, రావిపాటి సత్యశ్రీనివాస్ తదితరులు



ఉంగుటూరు: చేబ్రోలులో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఉంగుటూరు: నారాయణపురంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



నిడమర్రు: బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పుప్పాల కన్నబాబు

భీమడోలు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో ఆదర్శవంతమైన సంక్షేమ పాలన కొనసాగుతోందని నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. భీమడోలు గాంధీ బొమ్మ సెంటర్‌లో మండల శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జెండాను మండల అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు. పోలసానిపల్లిలో ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఎంపీటీసీ ఆల్తి గోపి, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నాయకులు సుతాపల్లి ప్రసాద్, కిలపర్తి భాస్కరరావు, చిలపర్తి రామారాయుడు, చెరుకూరి మధు, మరడాని భవానీ రావు, ఆల్తి సురేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వేడుకలు

నిడమర్రు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా పెదనింద్రకొలను, సిద్దాపురం, క్రొవ్విడి, అడవికొలను, మందలపర్రు, పత్తేపురం, చానమిల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల స్థాయిలో కార్యక్రమం జరిగింది. పార్టీ మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసారు. ముందుగా గ్రామ కూడలిలోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు బేతు సుబ్బారాయుడు, అలుమోలు గంగారాం, దండుపాటి సత్యనారాయణ, అలుమోలు ప్రసాదు, వలుపు జగదీష్, మాదాసు బాపూజీ, ఎర్రా ఆదినారాయణ, పతివాడ శ్రీను తదితరులున్నారు.

చేబ్రోలులో..

ఉంగుటూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వైఎస్సార్ సీపీ పార్టీ పదికాలాలు పాటు వర్ధిల్లాలని నారాయణపురం సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి అన్నారు. మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని చేబ్రోలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాయిలక్ష్మి, మనసాల నాగమణి, నాయకుడు ఆకుల రాజ, పార్టీ అధ్యక్షుడు బుజ్జి, మనసాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపురంలో నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. నారాయణపురంలో ఉంగుటూరు మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు పుప్పాల గోపి, ఉంగుటూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాసరావు, చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైడా అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ మరడ సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు అరవెల్లి మహాలక్ష్మి దానయ్య, మతకమల్లి శ్రీధర్, బొబ్బిలి శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్లు నేదురి గంగాధర్ రావు, లావేటి వీరాచార్యులు, కిలపర్తి హనుమంతు, పైడి వరప్రసాదరావు, సచివాలయ కన్వీనర్లు సేపాని బాలాజీ, వెంటా రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కృషి



భీమడోలు సంతమార్కెట్‌లో నాబార్డ్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు, లింగంపాడు గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. మరికొన్ని పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. భీమడోలు సంతమార్కెట్ వద్ద జల్‌జీవన్ పథకంలో రూ.90 లక్షలతో నిర్మించిన 1.50 లక్షల సామర్థ్యం గల రక్షిత మంచినీటి పథకాన్ని, భీమడోలు బీసీ కాలనీలో గ్రామ పంచాయతీ నిధులు రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన బోర్, 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. భీమడోలు సంతమార్కెట్ వద్ద జిల్లాలో ప్రథమంగా చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నాబార్డ్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న మార్కెట్ షెడ్డుకు, పెదలింగంపాడులో 60 వేల సామర్థ్యంతో రూ.44లక్షలతో నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమాలకు సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ భీమడోలులో మంచినీటి ట్యాంకులను నిర్మించడంతో తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఆర్‌బీకేల చైర్మన్ పి.సత్యనారాయణ, ఎంపీటీసీ ఆల్తి గోపి, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, ఎస్సీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, మండల నాయకులు శేఖర్, రామిశెట్టి శ్రీనివాసరావు, సుతాపల్లి ప్రసాద్, ఆకుల ప్రసాద్, కిలపర్తి భాస్కరరావు, ఆర్ ఏఈలు రామరావు, రామస్వామి, అధికారులు పాల్గొన్నారు.

నేడు నిడమర్రులో ఆర్‌బీకే ప్రారంభం

నిడమర్రు: నిడమర్రులో రూ.23.94 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని బుధవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబ ప్రారంభిస్తారని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. అనంతరం గడప గడపకు నిధులతో అభివృద్ధి చేసిన గ్రామ శ్మశాన వాటిక పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు.

గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్లు ప్రారంభం

గణపవరం: చిలకంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్లను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చుక్కా అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వాసుబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయడానికి ఆయన పాలనలో లబ్ధిపొందిన కుటుంబాలన్నీ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెచ్చెట్టి వెంకటనారాయణ, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల వైఎస్సార్‌సిపి కన్వీనర్ దండురాము, పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట కొండయ్య, స్టేట్ యూత్ కన్వీనర్ సంకు నాగేషు, నాయకులు కొరుపోలు అప్పారావు, పూసల వెంకటేశ్వరరావు, పూసల మాధవ, కొత్తపెద్దిరాజు, దువ్వారపు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్యం



అర్ధవరంలో ఆరోగ్య సురక్ష శిబిరం మందులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గణపవరం: పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము అన్నారు. మంగళవారం గణపవరం మండలం అర్ధవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలు నమోదు చేసి, అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులతో ఉచిత వైద్యసేవలు, మందులు అందిస్తారని అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆయన వైద్య సిబ్బంది, శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సర్పంచ్ గాతల సుజాత, ఎంపీటీసీ సభ్యుడు సుభాష్, వైద్యాధికారి పులపర్తి సంతోష్, సీహెచ్‌వో జాలాది విల్సన్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

పెదపాడు: ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు ఉమ్మడి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని తోటగూడెం గ్రామంలో జేజేఎం జలజీవన్ మిషన్ నిధులు రూ.35.60 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం, పైపులైన్ ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, విజిలెన్స్ మెనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, మాజీ సర్పంచ్ గరికపాటి పాండురంగారావు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పీఎస్ఆర్‌వీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన



మహిళలకు చేయూత చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ప్రజాప్రతినిధులు

పెదవేగి : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగించి చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం బాపిరాజుగూడెంకు విచ్చేసిన ఎమ్మెల్యేకు అక్కచెల్లెమ్మలు ఘన స్వాగతం పలికారు. పెదవేగి మండలానికి సంబంధించి విజయరాయి, కొప్పాక సొసైటీలకు చెందిన గ్రామాల్లోని 3,112 అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత 4వ విడత రూ.5,83,50,000 చెక్కును అందజేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ దెందులూరులో మొదటి విడతగా సుమారు 17,000 అక్కాచెల్లెమ్మలకు సొంతింటి కలను నెరవేర్చామని పేర్కొన్నారు. రూ.18 కోట్లతో బలివే వంతెన, విజయరాయిలో అతి పెద్ద రెండవ ప్రభుత్వాసుపత్రి ఇలా అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని అబ్బయ్యచౌదరి చెప్పారు. రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ

- పీఎం ఉషా పథకంలో రూ.5 కోట్లు మంజూరు
- ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు వెల్లడి



ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉషశ్రీ పథకంలో రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నిధులు కళాశాల అభివృద్ధికి మంజూరు కావడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్‌తోపాటు పాలకవర్గం, అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.70 కోట్లు వ్యయంతో ఇండోర్ స్టేడియం, రూ.1.20 కోట్లతో బాలికల వసతి గృహం, రూ.1.10కోట్లు వ్యయంతో అదనపు గదులు, రూ.0.98 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు వివరించారు. పూర్వ విద్యార్థులు, అభివృద్ధి కమిటీ కలిసి చేస్తున్న అభివృద్ధికి తోడుగా ఈ నిధులు మరింత ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ వివరించారు. నిధుల మంజూరుకు సహకరించిన ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ పోలాభాస్కర్‌కి ఇతర అధికార్లకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో 19 కళాశాలలకు నిధులు మంజూరయ్యాయని, అందులో జిల్లాలో నారాయణపురం కాలేజీ ఉండటం గర్వించే విషయమన్నారు.

సాయుధ బలగాల కవాతు

భీమడోలు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొల్లేరు గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని కోరుతూ మంగళవారం సాయంత్రం మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. భీమడోలు సీఐ బీబీ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వై.సుధాకర్ నేతృత్వంలో చెట్టున్నపాడు, ఆగడాలలంక, గుండుగొలనులో పారా మిలటరీ బలగాలు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో వారంతా ప్రదర్శన చేసి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ శ్రీనివాసరావు, సచివాలయ మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.